# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 227 | హైదరాబాద్ | శనివారం | 30- 11 -2024 | పేజీలు - 6 | వెల.4/-


## సహకార సొసైటీలు రెగ్యూలర్ ఉద్యోగులతో పాటు సమానంగా ఐఆర్

- యూనివర్సిటీ , ప్రభుత్వ రంగ సంస్థ ఉద్యోగులకు వర్తింపు
- సమాన మధ్యంతర భృతి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం
- మూల వేతనంపై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



**హైదరాబాద్, నవంబర్ 29ప్రజాక్షేత్రం:**

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా గత కొన్నిరోజులుగా ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లతో సమానంగా సహకార సొసైటీలు, ప్రభుత్వ రంగ సంస్థలు, యూనివర్సిటీ ఉద్యోగులకు ఐఆర్/మధ్యంతర భృతి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మూల వేతనంపై 5 శాతం మిగతా 2లో...

# ఐక్యతే మన ఆయుధం..

- పార్టీలో క్రమశిక్షణ చాలా అవసరం
- ఎట్టి పరిస్థితుల్లోనూ అందరం ఐక్యంగా ఉండాలి
- పార్టీ విజయమే తమ గెలుపుగా భావించాలి
- పార్టీ బలంపైనే మన శక్తి ఆధారపడి ఉంటుంది
- మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ఆశించినట్లుగా లేవు
- ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారతుంది
- పార్టీ బలోపేతానికి కఠిన నిర్ణయాలు తప్పవు
- ఈవీఎంలపై పలు అనుమానాలు ఉన్నాయి
- కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక నిర్ణయాలు

**న్యూఢిల్లీ, నవంబర్ 29ప్రజాక్షేత్రం:**

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కఠిన నిర్ణయాలు అవసరమని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉపయోగిస్తున్న ఈవీఎంలపై కూడా పలు




అనుమానాలు ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. శుక్రవారం దిల్లీలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని దెబ్బ తగలడంపై కాంగ్రెస్ లోతుగా విశ్లేషిస్తోంది. పార్టీలో ఐక్యత లేకపోవడం, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం వంటివి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బకొట్టాయని, ఈ విషయంలో కఠిన క్రమశిక్షణ అవసరమని ఖర్గే అభిప్రాయపడ్డారు. కలిసికట్టుగా పోరాడకుండా, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటుంటే ప్రత్యర్థులను ఎలా ఓడించగలం? అని ప్రశ్నించారు. కఠిన నిర్ణయాలు తీసుకోవడం అవసరమన్న ఖర్గే, ఈ ఫలితాల నుంచి ఇప్పటికైనా పాఠాలు నేర్చుకోవాలని పార్టీ నేతలకు హితబోధ చేశారు. "పార్టీలో క్రమశిక్షణ చాలా అవసరం. ఎట్టి పరిస్థితుల్లోనూ అందరం ఐక్యంగా ఉండాలి. ఇదే మన ఆయుధం. పార్టీ విజయమే తమ గెలుపు అని ప్రతి ఒక్కరూ అనుకోవాలి. పార్టీ బలంపైనే మన శక్తి ఆధారపడి ఉంటుందని భావించాలి. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తన పనితీరుతో నూతనోత్సాహంతో పునరాగమనం చేసింది. మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మాత్రం పార్టీ ఆశించినట్లుగా లేవు. ఇండియా కూటమి పార్టీలు నాలుగు రాష్ట్రాలకు గాను రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలను ఏర్పాటు చేశాయి. కానీ మన పార్టీ పనితీరు ఆశించిన విధంగా లేదు. ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారతుంది" అని ఖర్గే తేల్చి చెప్పారు."సమయానుకూలంగా వ్యూహరచన చేసి పార్టీని బలోపేతం చేసేందుకు నేతలంతా మరింతగా కష్టపడాలి. అసెంబ్లీ ఎన్నికలకు కచ్చితంగా ఏడాది ముందు నుంచే సిద్ధం కావాలి. ఓటర్ల జాబితాలను పరిశీలించాలి. ఎలక్ట్రానిక్ మిగతా 2లో..

## రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ సక్సెస్

- సిద్దిపేటలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసిన హరీశ్‌రావు



**హైదరాబాద్, నవంబర్ 29ప్రజాక్షేత్రం:**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగి నేటితో 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ జరుపుతున్నాయి. ఈ సందర్భంగా అన్ని జిల్లా కేంద్రాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ర్యాలీలు, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. సిద్ధిపేటలో మాజీ మంత్రి హరీశ్‌రావు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని రంగదాంపల్లిలో అమరులవీరుల స్థూపం దగ్గర అంజలి ఘటించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లాలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో మిగతా 2లో...

## ప్రారంభానికి సిద్ధమైన
# చర్లపల్లి రైల్వే స్టేషన్

- రూ. 428 కోట్లతో స్టేషన్ అభివృద్ధి
- 19 లైన్ల సామర్థ్యంతో 10 కొత్త లైన్లు ఏర్పాటు
- నేడు ప్రారంభించనున్న కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్
- నేటి నుంచే ప్రయాణికులకు అందుబాటులోకి..

**హైదరాబాద్, నవంబర్ 29ప్రజాక్షేత్రం:**

అత్యాధునిక హంగులు, సకల వసతులు, రూ.428 కోట్లతో నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభానికి సిద్ధమైంది. చర్లపల్లి మిగతా 2లో...



## ములుగు జిల్లాలో మరో కొత్త మండలం



- మంత్రి సీతక్క చొరవతో నెరవేరిన కల

**హైదరాబాద్, నవంబర్ 29ప్రజాక్షేత్రం:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లాలోని మల్లంపల్లిని ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ జీవో 125ను గురువారం సాయంత్రం విడుదల చేసింది. మల్లంపల్లి, రాంచంద్రాపూర్ రెవెన్యూ గ్రామాలతో పాటు వాటి పరిధిలోని గ్రామ పంచాయతీలను కలిపి ప్రత్యేక మిగతా 2లో...

## ఏపీలో ఆర్టీసీ ప్రయాణికులకు
# గుడ్ న్యూస్..

- ఏసీ బస్సు సర్వీసులలో టికెట్‌-చార్జీలు తగ్గింపు..!




**అమరావతి, నవంబర్ 29ప్రజాక్షేత్రం:**

ఆంధ్రప్రదేశ్‌లో రాత్రివేళ్లలో ఉష్ణోగ్రతలు భారీగా తగ్గుతుండడంతో, బస్సు ప్రయాణికులపై ఆ ఎఫెక్ట్ చూపుతుంది. చలికి గజగజ వణికిపోతోన్న ప్రయాణికులు ఇప్పుడు ఏపీ బస్సులు ఎక్కేందుకు జంకుతున్నారు. దీంతో పలు రూట్లలో తిరిగే ఏసీ బస్సు సర్వీసులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. సీట్లు ఫుల్ కాకుండానే అలాగే వెళ్లాల్సివస్తోంది..! ఆర్టీసీపై శీతాకాలం ప్రభావం చూపుతోంది. రాత్రివేళల్లో ఉష్ణోగ్రతలు భారీగా తగ్గుతూ ఉండడంతో బస్సు ప్రయాణాలపై ఆ ప్రభావం చూపుతోంది. చలికి గజగజ వణికిపోతోన్న ప్రయాణికులు ఏసీ బస్సులను ఎక్కేందుకు హడలిపోతున్నారు. దీంతో పలు రూట్లలో తిరిగే ఏసీ సర్వీస్ బస్సుల్లో సీట్లు ఖాళీగా కనిపిస్తున్నాయి. సీట్లు పూర్తిగా నిండకుండానే అలాగే వెళ్లాల్సిన పరిస్థితి. దీంతో ఆర్టీసీ నష్టాలను నివారించాలని, ప్రయాణికులను ఆకర్షించేందుకు నెల మిగతా 2లో...

## లగచర్ల భూసేకరణ నిలిపివేత

- వెనక్కి తగ్గిన ప్రభుత్వం




2 లో

## గురుకులాల్లో కుట్రల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉంది

- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కేటీఆర్‌పై కొండా సురేఖ ఆరోపణలు

2 లో



## మండలి ఎన్నికలకు
# రంగం సిద్ధం

- ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ల స్థానాలకు ఎంపిక మొదలు
- ఎమ్మెల్సీ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత జీవన్‌రెడ్డికే ఛాన్స్
- ఏకగ్రీవంగా తీర్మానం చేసినటీపీసీసీ

**హైదరాబాద్, నవంబర్ 29ప్రజాక్షేత్రం:**

తెలంగాణలో మండలి ఎన్నికలకు మిగతా 2లో...



## శివయ్య కృపతో నియోజకవర్గం ప్రజలు ఆనందంగా ఉండాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి
- నల్తూరు గ్రామంలో నవగ్రహాల ప్రతిష్టకు 30 వేల విరాళం



**సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ నవంబర్ 29 (ప్రజాక్షేత్రం)**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్ జిన్నారం మండల నాయకులు నల్తూరు గ్రామ ప్రజలు శివయ్య కృపతో నియోజకవర్గం ప్రజలు ఆనందంగా ఉండాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి కోరారు. శుక్రవారం జిన్నారం మండల పరిధిలోని నల్తూరు శివాలయంలో ఆలయ నిర్వాహకులు స్థానిక నాయకుల ఆహ్వానం మేరకు సీజీఆర్ ట్రస్ట్ అధినేత బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శివయ్య కృపతో నియోజకవర్గ ప్రజలు ఆనందంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి తనవంతుగా 30 వేల రూపాయల విరాళాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తన వంతు సహకారం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ నిర్వహకులు ఘనంగా సన్మానించారు.

## ఉక్కుకి పూర్వ వైభవం వస్తుంది..

- సీజీఎం వర్క్స్ యూ. శ్రీధర్



**విశాఖపట్నం, నవంబర్ 29(ప్రజాక్షేత్రం):**

విశాఖ ఉక్కుకి పూర్వ వైభవం వస్తుందని, ఉత్పత్తి కూడా పెరుగుతుంది అని సీజీఎం వర్క్స్ ఇంచార్జ్ యూ. శ్రీధర్ అన్నారు. శుక్రవారం ఉదయం ట్రాఫిక్ డిపార్ట్మెంట్ ఏఐటీయూసీ యూనియన్ యువ కార్మికులు ఈ. డి వర్క్స్ కార్యాలయం నందు ఆయన ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయనికి పుష్ప గుచ్ఛాము అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంకల్పం దృడం గా ఉంటే ఎంతటి శిఖరమైన సలువుగా అదరోహించవచ్చు అని అన్నారు.విశాఖ ఉక్కు కి పూర్వ వైభవం త్వరలోనే వస్తుందని, ఉత్పత్తి కూడా పెరుగుతుంది అని అన్నారు. కష్టపడి పని చేసే వారికి తప్పకుండా గుర్తింపు వస్తుందని అన్నారు. భద్రత కి ప్రాధాన్యత ఇస్తూ పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ డిపార్ట్మెంట్ ఏఐటీయూసీ యువ కార్మికులు మాటూరి రాము, తారక్ రాము,సీతారాం, రమణ,పవన్, దేవి ప్రసాద్, నాగసాయి, సీతయ్య,తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ తిరిగి అప్పగింత

- ఎస్ఐ శ్రీధర్ రెడ్డి




**పెద్దేముల్ నవంబర్ 29(ప్రజాక్షేత్రం):**

పోగొట్టుకున్న ఫోన్ ను తిరిగి బాధితునికి అప్పగించినట్లు శుక్రవారం పెద్దేముల్ ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆగస్టు నెల 8వ తేదీన, బషీరాబాద్ మండల్ ఏక్మాయి గ్రామానికి చెందిన %N%.నాగప్ప అనే వ్యక్తి, తన మొబైల్ పెద్దేముల్ గ్రామ శివారులో పడిపోయిందని పిర్యాదు చేయగా.. అట్టి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, సీఈఐఆర్ ద్వారా తాను పోగొట్టుకున్న మొబైల్ ను తిరిగి రాబట్టి పిర్యాదు దారునికి శుక్రవారం అందజేయడం జరిగిందని ఎస్సై శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ క్రమంలో ఎవరైనా సరే మొబైల్ ను పోగొట్టుకున్నట్లయితే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం అందిస్తే తమ దగ్గర ఉన్న టెక్నాలజీ ద్వారా తిరిగి మొబైల్ ను రాబట్టే ప్రయత్నం చేస్తామని ఆయన వెల్లడించారు.

## డిసెంబరు 2 నుంచి 30 వరకు కనకమహాలక్ష్మీ అమ్మవారి

# దేవస్థానం మార్గశిరమాసోత్సవాలు

- ఉత్సవ ఏర్పాట్ల వివరాలు వెల్లడించిన దేవస్థానం ఈవో కె.శోభారాణి
- డిసెంబర్ 2న సోమవారం ఉదయం 8.40లకు తొలి పూజా కార్యక్రమం



**విశాఖ దక్షిణం,బురుజు పేట, నవంబర్ 29 (ప్రజాక్షేత్రం):**

విశాఖలోని వన్టౌన్ బురుజు పేటలో గల శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మార్గ శిర మాసోత్సవములు వచ్చే నెల డిసెంబర్ 2 నుండి 30 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని దేవస్థానం ఉప కమిషనర్, కార్యనిర్వహణ అధికారి కె. శోభారాణి తెలియజేశారు. శుక్రవారం దేవస్థానం సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె వివరాలను వెల్లడించారు. నెలరోజులపాటు నిర్వహించే మార్గశిర మార్గశిరమాసోత్సవాలను వచ్చే నెల డిసెంబర్ 2న సోమవారం ఉదయం 8.40 లకు తొలి పూజా కార్యక్రమం దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్ చేసి ఉత్సవాలను ప్రారంభిస్తారని తెలిపారు. మార్గశిర మాసోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు శ్రీకనక మహాలక్ష్మి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె. శోభారాణి తెలిపారు. సుమారు లక్ష మందికి పైగా భక్తులు పాల్గొనే ఈ ఉత్సవాల నిర్వహణపై చర్చించేందుకు కలెక్టర్ అధ్వర్యంలోని కమిటీ ఇప్పటికే సమావేశమైందని వివరించారు. ఆమె మాట్లాడుతూ ఉత్సవ ఏర్పాట్లు తెలిపారు.డిసెంబరు 2న ప్రారంభమై 30 వరకు మార్గశిర మాసోత్సవాలు నిర్వహిస్తామన్నారు. 5,12,19,26 తేదీల్లో వచ్చేప్రతి గురువారం అమ్మవారికి ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు. ఇక డిసెంబరు 22న చతుర్వేద సభ, అర్చక సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. 23న నాదస్వర కచేరి, 26 న సహస్ర ఘటాభిషేకం, మహా అన్నదానం ఉంటాయని తెలిపారు. 28వ తేదీన జగదాంబ సెంటర్ లోని అంబికా బాగ్ నుంచి ఆలయం వరకు రథయాత్ర నిర్వహిస్తామన్నారు. 5వ తేదీ అర్ధరాత్రి 12.01 గంటలకు గురువారం మొదటి పూజ పంచామృత సేవ చేసి దర్శనాలు ప్రారంభిస్తామన్నారు. కనకమహాలక్ష్మీకి గురువారం ప్రీతిపాత్రం కావడంతో ఆ రోజున ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు. ప్రతి రోజూ 3 వేల మంది, గురువారాల్లో 50 వేల మంది వరకు వస్తారని అంచనా వేసి ఆ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎక్కడా తొక్కిసలాటలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేకంగా క్యూలైన్లు పెడుతున్నా మన్నారు. దేవస్థానం తరపున ప్రధాని రహదారి నుంచి అమ్మవారి ఆలయం వరకూ రెండు లైన్లు ఉంటాయన్నారు. ప్రధాన రహదారిపై పోలీసుల సూచన మేరకు మరిన్ని లైన్లు పెడతామన్నారు. ఏ క్యూలైన్ అయినా తప్పనిసరిగా నీడ ఉండాలని, భక్తులు ఎండలో నిల్చోకూడదని కలెక్టర్ సూచించారన్నారు. ఆ మేరకు పెండాళ్లు వేస్తున్నామన్నారు.ప్రతిరోజూ అన్నదానం ఉంటుందన్నారు మార్గశిర ఉత్సవాల్లో రోజుకు 2 వేల మందికి, మహా అన్నదానం రోజున 20 వేల మందికి ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.మున్సిపల్ స్టేడియం, విక్టోరియా ఆస్పత్రి ఆవరణ, కొత్తరోడ్డు ఆర్చి గేటు వద్ద పార్కింగ్ సదుపాయం కల్పించా మన్నారు. ఆర్టీసీ బస్సులు ఉచితంగా నడపడానికి దాతలు సాయం చేస్తున్నారని తెలిపారు.ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి భక్తులు ఉచితంగా రావచ్చునన్నారు. ఈసారి ఆనందపురం, మధురవాడల నుంచి కూడా ప్రత్యేక బస్సులు నడుపుతామని ఆర్టీసీ అధికారులు తెలిపారని పేర్కొన్నారు. గురువారం రోజు నిర్వహించే పంచామృత సేవకు రూ.7,500, సాధారణ రోజుల్లో అయితే రూ.2,500 టిక్కెట్ పెట్టామన్నారు. ఒక టిక్కెట్ పై దంపతులు, చిన్నపిల్లలు ఇద్దరు పాల్గొనవచ్చునన్నారు. ఉదయం 5 నుంచి 6 గంటలు, 11.30, 12 గంటలు, సాయంత్రం 6 నుంచి 6.30 గంటల మధ్య ఈ సేవ ఉంటుందని పేర్కొన్నారు. ధర్మ దర్శనం ఉచితంగా చేసుకోవచ్చునన్నారు.విశిష్ట దర్శనం రూ.500, ప్రత్యేక దర్శనం రూ.200, శీఘ్ర దర్శనం రూ.100 టిక్కెట్లు పెట్టాం. వీటికి రీడింగ్ రూమ్ వద్ద ఏర్పాటుచేసిన కౌంటర్లలో టిక్కెట్లు ఇస్తారని తెలిపారు మాలధారణ భక్తులచే శాంతి హోమం తేది. 30న ఉదయం 9 గంటలకు ఉంటుందన్నారు.సహస్ర దీపాలంకరణ 30న సాయంత్రం 6.30 నిర్వహిస్తామన్నారు.మహాన్న ప్రసాదం జగన్నాధ స్వామి వారి దేవస్థానం కొత్త రోడ్డు వద్ద 20,000 మంది భక్తులకు వితరణ చేయబడునని తెలిపారు. ఈ సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమణ, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సిహెచ్. వెంకటరమణ, పర్యవేక్షణ అధికారులు పద్మజ, తిరుపతిరావు, వేద పండితులు ప్రధాన అర్చకులు కొడమంచిలి శ్రీనివాస శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో మహిళ అరెస్టు

**విశాఖపట్నం, నవంబర్ 29(ప్రజాక్షేత్రం):**

గంజాయి రవాణా చేస్తున్న మహిళను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు విశాఖ జోన్ 02 డీసీపీ మేరీ ప్రశాంతి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం నగర పోలీస్ కమిషనరేట్ లోని జరిగిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. ముందస్తు సమాచారం మేరకు దువ్వాడ రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాలలో ఓ మహిళ ద్విచక్ర వాహనం పై నాలుగు సంచుల గంజాయిని తరలిస్తున్నట్టు సమాచారం అందింది. నాలుగు సంచులలోని ఉన్న 102 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నాం. దర్యాప్తులో ఆమె మామ లక్ష్మణ్ శేఖర్ తో విశాఖపట్నం వచ్చి, ఏజెన్సీ ప్రాంతం నుంచి ఆమెకు ఆయన గంజాయిని తెచ్చి ఇచ్చి ఆయన వెళ్లిపోగా, నవంబరు 28న నిందిత మహిళ దువ్వాడ రైల్వేస్టేషన్ నుంచి సరుకును చెన్నైకు తరలిస్తుండగా దువ్వాడ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు డీసీపీ తెలిపారు. నిందితురాలు వద్ద నుంచి ద్విచక్ర వాహనం, సెల్ ఫోన్ను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసులో మరో నిందితుడు లక్ష్మణ్ శేఖర్ కోసం గాలిస్తున్నామని పేర్కొన్నారు. పట్టుబడిన గంజాయి రూ. 13 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. యువతను గంజాయి




మత్తుకు అలవాటు చేసేవారి పై కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ మేరీ ప్రశాంతి హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని అన్నారు. ఎక్కడైనా గంజాయి సేవించడం, రవాణా జరుగుతున్నట్టు గుర్తించినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని డీసీపీ స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో సౌత్ సబ్ డివిజన్ ఏసీపీ కె.త్రినాథ్, దువ్వాడ సీఐ కె.మల్లేశ్వరరావు, ఎస్ఐ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగ మొయినాబాద్ మండలంలో దీక్ష దివాస్ వేడుకలు

**మొయినాబాద్ నవంబర్ 29 ప్రజా క్షేత్రం:**

దీక్షా దివస్ మండలంలో ఘనంగ జరుపుకున్నారు కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది దీక్ష దివస్ అనేది ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మలిదశ తెలంగాణ ఉద్యమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చేసిన నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు. 2009, నవంబరు 29వ తేదిన కరీంనగర్ లోని ఉత్తర తెలంగాణ భవన్ నుంచి సిద్ధిపేట దగ్గర రంగధాంపల్లిలో ఏర్పాటు చేసిన దీక్షా స్థలం వద్దకి బయల్దేరిన కేసీఆర్ వాహనంను కరీంనగర్ మానేరు బ్రిడ్జ్ సమీపంలోని అలుగునూరు చౌరస్తాలో పోలీసు బలగాలు, రిజర్వ్ పోలీస్ బెటాలియన్లు చుట్టుముట్టారు. వాహనం నుంచి బలవంతంగా దించివేయబడ్డ కేసిఆర్, రోడ్డుమీదే ధర్నా చేస్తుండడంతో ఖమ్మం జైలుకు తరలించారు. ఆ జైలులోనే తన





దీక్షను ప్రారంభించాడు. నిరాహార దీక్ష మొదలుపెట్టిన కేసిఆర్, డిసెంబరు 9 న తెలంగాణ రాష్ట్రం ఇస్తున్నట్లుగా ప్రకటన వెలువడిన తరువాత తన 11 రోజుల దీక్షను విరమించాడు.అదే ప్రతీకగా ఈ దీక్ష దివస్. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా రాష్ట్ర మండల నాయకులు కొంపల్లి అనంత రెడ్డి, బస్వాపురం అంజయ్యగౌడ్, సిద్దెంతి నర్సింహ గౌడ్, నక్షత్రం జయవంత్, ఎంఎ రావుఫ్, సుధాకర్ యాదవ్, గొంగళ్ళ రితేష్ రెడ్డి,పూసల పర్మేశ్, షాబాద్ ప్రవీణ్ కుమార్, అరవింద్ రాజక ,సునిల్ చాకలి సత్తయ్య, ఏం నర్సింలు, కె మోహన్ రెడ్డి, ఏం రాములు, ఏం డి నాయుమ్, బి భిక్షపతి, ఏం శ్రీకాంత్ , ఏం యాదయ్య, బి జైపాల్, ఏం రాజు, ఏం మైసయ్య, ఏం హరీష్, జి కృష్ణ, మరియు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై చర్యలు తీసుకుంటాం

- గుర్తింపు పొందిన జర్నలిస్ట్ యూనియన్ నేతల సమావేశంలో మంత్రి పార్థ సారథి.



**విజయవాడ, నవంబర్29(ప్రజాక్షేత్రం):**

రాష్ట్రంలోని జర్నలిస్తులకు అవసర మైన అన్ని సంక్షేమకార్య క్రమాలు తీసుకుంటామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి పేర్కొన్నారు ఈ రోజు అమరావతి సచివాలయం లోని మీటింగ్ హాల్లో గుర్తింపు పొందిన జర్నలిస్ట్ సంఘాల నాయ కుల సమావేశంలో పార్థ సారధి మాట్లాడుతూ జర్నలిస్తుల భీమా 10 లక్షలకు పెంచే యోచన తో పాటు అక్రీడిటేషనల ప్రక్రియ పూర్తీ అవ్వగానే ఇళ్ల స్థలాలవిషయం పరిష్కారం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ప్రత్యేక శ్రద్ధతో ఉన్నట్లు చెప్పారు.సమాచార డిరెక్టర్ హిమాన్ష్ శుక్ల కూడా పాల్గొన్నారు.

## డాక్టర్ కొప్పుల రాజశేఖర్ హౌస్ అరెస్ట్..

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 29 ( ప్రజా క్షేత్రము ):**



నేడే జరిగే బీజేపీ ధర్నాను అడ్డుకోవడం కోసం.... భారతీయ జనతా పార్టీ ధార్మిక సెల్ జిల్లా ఇంచార్జి డాక్టర్ కొప్పుల రాజశేఖర్ గారిని వికారాబాద్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గారు ఈరోజు ఉదయం నుండి హౌస్ అరెస్ట్ లో ఉంచారు....

## జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన పైలెట్ రోహిత్ రెడ్డి..



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 29 ( ప్రజా క్షేత్రం):**



దీక్షా దివస్ సందర్భంగా ఈరోజు వికారాబాద్ జిల్లా కేంద్రంలో జరగనున్న సమావేశానికి పైలెట్ రోహిత్ రెడ్డి గారి నాయకత్వంలో తాండూరు నియోజకవర్గం నుండి 2 వేల మంది బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన పైలెట్ రోహిత్ రెడ్డి.

## ముందుస్తు అరెస్టులు,గృహ నిర్భంధం చేయడం ప్రభుత్వ అసహనానికి నిదర్శనం

- BJYM మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్

**నాంపల్లి నవంబర్ 29(ప్రజాక్షేత్రం)**

మసాబ్ ట్యాంక్ హైద్రాబాద్లో గురుకుల విద్యార్థుల సమస్యలపై బిజెపి నిర్వహించే నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా రాష్ట్రవ్యాప్తంగా బిజెపి శ్రేణులను ముందస్తు అరెస్టులు, గృహనిర్బంధం చేయడం ప్రభుత్వ అసహనానికి నిదర్శనమని భారతీయ జనతా యువమోర్చ నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుకలని రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవడం




దారుణమని,నిరసనలు ప్రజా సమస్యలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఉంటాయని,కానీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే ప్రయత్నాలను అడ్డుకోవడమే ఈ చర్యల ఉద్దేశం అని ఎద్దేవ చేశారు,ఈ నిర్బంధం మా ఆందోళనను అడ్డుకోలేవని,బిజెపి పార్టీ ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.అక్రమ అరెస్ట్ లు,జైలు గోడలు మాకు కొత్త ఏం కాదని వీటికి కాషాయ కార్యకర్తలు భయపడే ప్రసక్తే లేదని తెలియజేసారు.అరెస్ట్ అయినా వారిలో %దీజీవీ% నాయకులు పొలగోని శ్రీకాంత్ గౌడ్, నాంపల్లి బూత్ అధ్యక్షులు కర్నాటి సాంబాశివా వున్నారు.

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
శనివారం 30 నవంబర్ 2024

# సంగారెడ్డిలో ఘనంగా దీక్షా దివస్..

- బి.ఆర్.ఎస్ సంగారెడ్డి ఎమ్మెల్యే ఎమ్మెల్యే చింత ప్రభాకర్
రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలు

**సంగారెడ్డి జిల్లా నవంబర్ 29 (ప్రజాక్షేత్రం)**

సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ చావు నోట్లో తలపెట్టి, డిల్లి మెడలు వంచి తెలంగాణ రాష్ట్ర సాధనే ఊపిరిగా చేసుకున్న శ్రీ కే.సి.ఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన చరిత్ర పుటలలో నిలిచే గొప్ప దినం, దీక్షా దివస్ సందర్భంగా ఈ రోజు సంగారెడ్డి జిల్లా కంది గ్రామంలో గల బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమాలలో ఉమ్మడి సంగారెడ్డి జిల్లా బి.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే, జిల్లా బి.ఆర్.ఎస్ అధ్యక్షులు చింతా ప్రభాకర్ జహీరాబాద్ మానిక్ ప్రభు,ఎమ్మెల్యే , ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ,





నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పటాన్చెరు డివిజన్ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ సోమిరెడ్డి వెంకటేశం గౌడ్ ,బాల్ రెడ్డి శ్రీధర్ చారి ,పృథ్వీరాజ్ , బి.ఆర్.ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ప్రత్యేక తెలంగాణ సాధ్యమేనా అని అందరి మనసుల్లో మిలియన్ డాలర్ ప్రశ్నగా మిగిలిన తరుణంలో, తెలంగాణ వచ్చుడో – కెసిఆర్ సచ్చుడో అన్న నినాదంతో మన మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆమరణ నిరాహార దీక్ష చేసి చావు నోట్లో తలపెట్టి ఢిల్లీ పెద్దల మెడలు వంచి ప్రత్యేక తెలంగాణ సాధించిన చరిత్ర పుటలలో సువర్ణ అక్షరాలతో రాయదగిన గొప్ప సుదినం ఈ దీక్షా దివస్ అని కొనియాడారు. తెలంగాణను నిజంగా ప్రేమించింది ప్రాణాలు ఫణంగా పెట్టి సాధించింది తెలంగాణమే ఊపిరిగా నినాదించేది కేవలం ఒక్క బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అని అన్నారు. లక్కీ ల్యాటరీ లాగా ముఖ్యమంత్రి పదవి పొందిన వారికి తెలంగాణ గొప్పతనం, తెలంగాణ ప్రజల కష్టాలు కన్నీళ్లు ఎప్పటికీ పట్టవని అన్నారు. కాంగ్రెస్ దుర్మార్గ పాలనలో ప్రజలు విరిగి నలిగిపోయి ఉన్నారని, మళ్లీ తమ తెలంగాణ జాతిపిత కెసిఆర్ ఎప్పుడు వస్తారో అని ఎదురు చూస్తున్నారు, అధికార పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారికి పూర్తి న్యాయం జరిగేలా చూస్తామని కార్పొరేటర్ తెలియజేశారు.

## బ్యాంకు అధికారులు, ఏటీఎం ఇన్చార్జిలతో సీఐ సమావేశం



**అశ్వరావుపేట నవంబర్ 29 (ప్రజాక్షేత్రం):**

స్థానిక పోలీస్ సర్కిల్ ఆఫీస్లో సిఐ టి.కరుణాకర్ అశ్వారావుపేట దమ్మపేట మండలాల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు బ్యాంకు అధికారులు,ఏటీఎం ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. దొంగతనాల పట్ల బ్యాంక్ అధికారులకు పలు సూచనలు చేశారు. సీసీ కెమెరాలు నిత్యం మెయింటినెన్స్ చేయాలని, అలారం సిస్టంతో పాటు సెక్యూరిటీగార్డుల సిబ్బంది పర్యవేక్షిస్తూ అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు

- MLAలకు పులగుచ్ఛా శాలువాలతో సన్మానం



**నర్సాపూర్ నియోజవర్గం నవంబర్ 29( ప్రజాక్షేత్రం)**

చేగుంట మండలం లోని కిష్టాపూర్ నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటుకు కృషిచేసిన మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ అన్న గారికి కొత్త ప్రభాకర్ రెడ్డి గారికి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపాము కృతజ్ఞతలు తెలిపిన వారిలో పులిమామిడి కిష్టాపూర్ మాజీ సర్పంచ్ నాయిని రాజగోపాల్ ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ బాపురెడ్డి గ్రామ టిఆర్ఎస్ నాయకులు కుమార్ బాబు సిద్ధా గౌడ్ స్వామి లతోపాటు బిఆర్ఎస్ చేగుంట మండల పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి పార్టీ సీనియర్ నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి మంచిగట్ల శ్రీనివాస్ రాయినిచెరు రాజిరెడ్డి సురేష్ రెడ్డి సుభాష్ రెడ్డి జీవన్ రెడ్డి విశ్వేశ్వర్ తదితరులు ఉన్నారు

## మాలల సింహ గర్జనను జయప్రదం చేయండి



**సంగారెడ్డి జిల్లా నవంబర్ 29 (ప్రజాక్షేత్రం)**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండల మాలల ఆత్మగౌరవం కోసం డిసెంబర్ 1న నిర్వహించ తలపెట్టిన సింహ గర్జనకు రాష్ట్ర నలుమూలల నుంచి మాలకుల బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని మాల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బక్కన్నపిలుపునిచ్చారు. మాలల సన్నాహక సమావేశాలలో భాగంగా శుక్రవారం నాడు మండలం దౌల్తాబాద్ లో సింహగర్జన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. అనేక ఏలుగా మాలలు అనేక రంగాలలో వెనుకబాటు గురయ్యారని ఆ విధంగా వ్యక్తం చేశారు. అంతే కాకుండా ఎస్సీలలో ఒక వర్గానికి ప్రాధాన్యత కల్పిస్తూ మాలలను అణిచి వేతకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకోసమే రాష్ట్రంలోని 30 లక్షల మాలలు డిసెంబర్ 1న నిర్వహించ తలపెట్టిన సింహ గర్జనకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి తమ సత్తా చాటాలని కోరారు. ఉపాధ్య క్షులు పుండరీకం జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ మాల మహానాడు సీనియ ర్ నాయకులు శాంత కుమార్ కిష్టయ్య మాల మహానాడు మండల అధ్యక్షు డు పలంచ రాజీవ్ గాంధీ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మారెడ్డి




**పెద్దేముల్ నవంబర్ 29(ప్రజాక్షేత్రం):**

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ప్రధాన ధ్యేయం అని తట్టేపల్లి పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రైతు పండుగ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన విజయోత్సవాలు జరుపుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, ప్రతి గ్రామంలో రైతులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరుపుకోవాలని ఆయన అన్నారు. ఈ మేరకు ఇప్పటివరకు తట్టేపల్లి సొసైటీలో 886 మంది రైతులకు గాను, 392 మంది రైతులకు రూ.3.65 కోట్లు రుణమాఫీ చేసిందని స్పష్టం చేశారు. ఇంకా అర్హులు అయినా రైతులు ఎవరైనా ఉంటే త్వరలోనే పూర్తిగా రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో రైతులకు అందుబాటులో లేని అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన హెచ్చరించారు. ఏమైనా సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. చివరగా రైతు రాజు అవడమే మా ప్రభుత్వము యొక్క ప్రధాన ధ్యేయం అని ఆయన అభివర్ణించారు. ఇదివరకు ఎవరికైతే రుణమాఫీ వర్తించిందో, మళ్లీ135 మంది రైతులకు కొత్తగా 1.60 కోట్ల రుణాలు అందజేశామని సొసైటీ సీఈవో రాజమౌళి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్, సీఈవో రాజమౌళి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ప్రారంభమైన అమృత విందు రెస్టారెంట్!

- రుచికి అభిరుచికి అమృత విందు రెస్టారెంట్!
- మంచి రుచి సర్వీస్ ఇస్తాం కుసుమ!



**విశాఖపట్నం జగదాంబ జంక్షన్ నవంబర్ 29,(ప్రజాక్షేత్రం):**

విశాఖపట్నం జగదాంబ జంక్షన్ చిత్రాలయ థియేటర్ పక్కన ఇదివరకు ఎప్పటి నుంచి 40 సంవత్సరాల నుంచి ఉన్నటువంటి అల్కాపూర్ హోటల్ ని కొత్తగా అమృత విందు అనే రెస్టారెంట్ని ప్రారంభించారు. ప్రారంభానికి ముఖ్య అతిథులుగా తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ టిడిపి నాయకులు పోతన్ రెడ్డి అలాగే బిగ్ బాస్ ఫేమ్ విన్నర్ కౌసల్ మండ, బిగ్ బాస్ ఫెమ్ మానస్ జబర్దస్త్ నటుడు నాగి, పాల్గొన్నారు. అమృత విందు రెస్టారెంట్ ఓనర్ కుసుమ మాట్లాడుతూ ఫుడ్ అంటే నాకు చాలా ఇష్టం నాకు రెస్టారెంట్ పెట్టాలన్నది నా జీవితాశయం. ఈరోజు ఆ కల నాకు నెరవేరింది. నేను తరచుగా ఇంట్లో కూడా వంటకాలు చేస్తుంటాను, కస్టమర్లు కూడా మంచి కమ్మని అమ్మలాంటి రుచులను అందిస్తానని ద బెస్ట్ ప్రైస్కి కస్టమర్లకు మంచి సర్వీసెస్ ఇస్తానని, అలాగే విశాఖపట్నం ప్రజలందరూ మా రెస్టారెంట్కీ వస్తారని కోరుకుంటున్నాను

## జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో చండి ఉన్నత పాఠశాల విద్యార్థులు



**నర్సాపూర్ నియోజవర్గం నవంబర్, 29. (ప్రజాక్షేత్రం)**

జిల్లా వ్యాప్తంగా నవంబర్ 29,30 తేదీలలో మెదక్ జిల్లా కేంద్రం లోని వెస్లీ పాఠశాల లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో చండి ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు అమృత ,శ్రీవాణి లు పాల్గొన్నారు. తక్కువ ఖర్చు తో వినికిడి సామర్థ్యాన్ని పరీక్ష చేసే పరికరాన్ని గైడ్ టీచర్ దయానంద్ రెడ్డి సూచనలతో తయారు చేసి ప్రదర్శించడం జరిగింది.ఈ ప్రదర్శన రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సురేందర్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రామారావు ,అరుణ, రోజ్ మేరీ సంతోష్ కుమార్ ,గౌరీ శంకర శర్మ, షాబుద్దిన్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఆకాంక్షించారు.

## దీక్ష దివాస్కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

**చంద్రుగొండ నవంబర్ 29 (ప్రజాక్షేత్రం):**



కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరుగుతున్న దీక్ష దివాస్కు శుక్రవారం చంద్రు గొండ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలి వెల్లారు. ఈ కార్య క్రమంలో మాజీ జెడ్పిటిసి కొనకండ్ల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ధారా వెంకటేశ్వరరావు, సంగుడి రాఘవులు, గుంపిన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, మాజీ సర్పంచ్ పూసం వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు మేడామోహన్రావు లింగయ్య పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోనీ ముఖ్యమంత్రి అధికారులు ...?

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రేపు నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల బంద్ను విజయవంతం చేయండి

**నాంపల్లి నవంబర్ 29(ప్రజాక్షేత్రం)**




విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అధికారులు పట్టించుకోవడంలేదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటీ శంకర్ అన్నారు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి అనంతరం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత నెల రోజుల నుండి ఫుడ్ ఫాయిజన్ తో విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారులు పట్టించు కోవడంలేదని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుందన్నారు విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకుండా దొడ్డు బియ్యంతో నాశరకమైన కూరగాయలతో భోజనం పెడుతున్నారన్నారు గురుకుల, సంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు ఫుడ్ ఫయిజాన్ తోఅస్వస్థకు గురవుతున్నారు. వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి అలాగే ఫుడ్ ఫాయిజన్ తో మృతి చెందిన విద్యార్థుల మృతి కూడా ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు ఈనెల సెప్టెంబర్ 30న జరిగే రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాలల బంద్ ను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు విద్యార్థులకు పాఠశాలల యజమాన్యాలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నవదీప్ ఎస్ఎఫ్ఐ మోడల్ స్కూల్ అధ్యక్ష కార్యదర్శులు విశ్వతేజ నాయక్ కుమారస్వామి జైపాల్ నేను నితిన్ మల్లికార్జున్ రంజిత్ రెడ్డి స్వామి తదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయి అవార్డు సాధించి పెట్టిన వైద్య సిబ్బందికి మాదిరి ప్రిథ్వీరాజ్ అభినందనలు

- స్థానిక ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వారికి అభినందన సభ

**సంగారెడ్డి జిల్లా నవంబర్ 29 (ప్రజాక్షేత్రం)**



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పట్టణంలో ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి జాతీయ స్థాయిలో అవార్డు రావడం పట్ల ఎం డి ఆర్ ఫౌండేషన్ కో –ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో



వారికి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాదిరి ప్రిథ్వీరాజ్... అవార్డు రావడానికి కృషి చేసిన వైద్యులు, సిబ్బందిని సత్కరించి, వారిని అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ... రోగులకు మెరుగైన సేవలు అందేలా చూడాలని ఆయన ఆకాంక్షించారు.శ్రీ టంగుటూరి అంజయ్య ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి.. ఇటీవల కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖ సెంట్రల్ క్వాలిటీ సూపర్వైజర్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్ సమీక్షలో మొదటి ప్రయత్నంలోనే జాతీయస్థాయిలో 7వ స్థానం సాధించింది.

## డిఎస్పిగా పదోన్నతి పొందిన పాలక వెంకటేష్ను అభినధించిన పోలీస్ కమీషనర్

**విశాఖపట్నం, నవంబర్ 29(ప్రజాక్షేత్రం):**



ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ నందు మొట్ట మొదటి సారిగా సిబ్బంది సంక్షేమా నికి మొదటి ప్రాధాన్యం ఇస్తూ నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రాత బాగ్చి, విశాఖ కమిషనరేట్ నందు కొత్త ఒరవడికి శ్రీకారం చుడుతూ పదోన్నతిపొందిన సిబ్బందిని సత్కరించి, పదోన్నతి ర్యాంకులతో పాటుగా పోస్టింగ్ ఆర్డర్ అందజేయు కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం విధితమే ఈరోజునగర పోలీసు కమిష నరేట్కు చెందిన , పాలక. వెంకటేష్ 01 రిజర్వ్ ఇన్స్పెక్టర్కు డిప్యూటీ సూపెరెంటెంట్ ఆఫ్ పోలీసు(ఏ.ఆర్) గా, పదోన్నతి పొందడం జరిగినది. సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక ప్రాధాన్యం ఎల్లప్పుడూ ఇచ్చే సిపి పోలీసు శాఖ నందు పదోన్నతి పొందిన సద రు ముగ్గురు సిబ్బందిని వారి కుటుంబ సభ్యులతో పాటుగా నగర పోలీసు సమా వేశ మందిరంకు ఆహ్వానించి , నూతన పదోన్నతి సంబంధించిన ర్యాంకులను, పోస్టింగ్ ఆర్డర్లను స్వయముగా అందజేశారు , ఈ కార్యక్రమంలో డి.సి.పి-01(ఎల్ %ఒ% ఓ) , డి.సి.పి-02(ఎల్%ఒ% ఓ), డి.సి.పి(క్రైమ్స్), ఆర్మడ్ రిజర్వ్ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు కార్తీక వనభోజనం మహోత్సవం

- శ్రీ బుగ్గరామేశ్వర దేవస్థానంలో
- దేవస్థానం ప్రాంగణం ఏర్పాట్లు పరిశీలించిన టీటీడీ బోర్డు మెంబెర్ మల్లెల రాజశేఖర్
- పటిష్టభద్రత ఏర్పాటు చేసిన రూరల్ సీఐ చంద్రబాబు నాయుడు, ఎస్సై సునీల్ కుమార్



ఓర్వకల్ :29 నవంబర్ ప్రజాక్షేత్రం

రాష్ట్రములోని ప్రసిద్ధి గల పుణ్యక్షేత్రంలోని ఒకటైన శ్రీ బుగ్గ రామేశ్వర దేవస్థానంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కార్తీక వనభోజన మహో త్సవ ఏర్పాటు చేయడం జరిగింది శుక్రవారం నాడు దేవస్థానం లోని ఏర్పాట్లను నంద్యాల జిల్లా అధ్యక్షులు టీటీడీ బోర్డు సభ్యులు మల్లెల రాజ శేఖర్ పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్తీక వన భోజనం మహోత్సవానికి ఉమ్మడి జిల్లాల నుంచి ప్రజా ప్రతినిధుల హాజ రు కానున్నారు. కావున ఈ కార్యక్రమానికి ప్రజలందరూ కూటమి ప్రభుత్వ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అదేవిదంగా దేవస్థానం ప్రాంగణం ను శుక్రవారం నాడు రూరల్ సీఐ చంద్రబాబు నాయుడు, ఎస్ఐ సునీల్ కుమార్ పరిశీ లించి పటిష్టభద్రత ఏర్పాటు చేసారు కార్యక్రమం ఈఓ మద్దిలేటి, పాణ్యం వాణిజ్య విభాగం అధ్యక్షులు నాగిరెడ్డి, మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న యువకుడు

- యువకులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది



నర్సాపూర్ నియోజకవర్గ. నవంబర్ 29బీ (ప్రజాక్షేత్రం)

యువకుడు ఆత్మహత్య చేసుకున్న విషాదకర ఘటన శివ్వంపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది,శివ్వంపేట ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన సుక్క కృష్ణ చిన్న కుమారుడు సుక్క స్వామి ప్రదీప్ (18),శు క్రవారం ఉదయం ఇంట్లోని బాత్రూంలో చున్నీతో ఉరివేసు కొని ఆత్మహత్య చేసుకోవడంతో గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి,పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం సుక్క స్వామి ప్రదీప్ తూప్రాన్ లోని శ్రీచైతన్య జూనియర్ కాలేజీలో ఇంటర్ చదువుతున్నాడు అని గతం లో తన తలకు గాయం కావడంతో బ్రెయిన్ లో బ్లడ్ ఫ్లాట్ అయిందని దానివల్ల అతడు అప్పుడప్పుడు డిప్రెషన్ లోకి పోతుంటాడని,శుక్రవారం ఉదయం ఆత్మహత్య చేసుకున్నట్టు వారి తండ్రి సుక్క కృష్ణ ఫిర్యాదు చేసిండు అని,కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు,

# నేడు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యా సంస్థల బంద్

- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్



చేవెళ్ల నవంబర్ 29 (ప్రజాక్షేత్రం):

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలో ప్రభుత్వ విద్యా సంస్థల బందును చేపట్టను న్నట్లు ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం శోచనీయం అలాగే ప్రభుత్వ విద్యా సంస్థలలో వరుస ఫుడ్ పాయిజన్ జరుగుతున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేకపోవడం సరైనది కాదు ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి అలాగే బాధ్యులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి ప్రభుత్వ విద్యాసంస్థలు బలోపేతం చేయాలి అని అన్నారు ప్రభుత్వం విద్యా వ్యాపారి కరణ విద్య ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తుంది. తప్ప ప్రభుత్వ విద్యను పట్టించుకోవడం లేదు అనేక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు మరుగుదొడ్ల సమస్య తీవ్రంగా ఉంది ఈ సమస్యలన్నీ పరిష్కారం చేసేంతవరకు ఎస్ఎఫ్ఐ పోరాడుతుంది కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలి రేపటి బందును జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

# అదపుతప్పి హైవే బ్రిడ్జి అంచుపైకి ఆర్టీసీ బస్సు.. ప్రయాణికులకు గాయాలు



సంగారెడ్డి నవంబర్ 29(ప్రజాక్షేత్రం):

జాతీయ రహదారి 161పై ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం కన్సాన్ పల్లి దగ్గర శుక్రవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 60 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే బస్సు బ్రిడ్జి రెయిలింగ్ పైకి ఎక్కి ఆగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాద సమాచారం అందిన వెంటన పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. గాయపడిన ప్రయాణికులను జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని అన్నారు. ప్రమాదం నుంచి సురక్షి తంగా బయటపడిన ప్రయాణికులను వేరే బస్సుల్లో వారి గమ్య స్థానాలకు చేర్చారు.

# మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా యాదవులకు గొర్రెల పంపిణీ పథకం సందర్భంగా లబ్ధిదారుల ఎకౌంట్లు ఫ్రీజ్ చేసిన అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం

- నేటికీ ఎకౌంటు ఫ్రీజ్ ఎత్తివేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్న యాదవులు
- ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి గారి దృష్టికి తీసుకువచ్చిన నాంపల్లి మండలం దేవత్‌పల్లి గ్రామ యాదవులు
- వెంటనే నల్గొండ జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి వెంటనే అకౌంట్ ఫ్రిజ్ ను ఎత్తివేయాలని కోరిన రాజ్ గోపాల్ రెడ్డి గారు...



నాంపల్లి నవంబర్ 29(ప్రజాక్షేత్రం)

గత టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పొరపాట్లు ఇప్పటికీ వెంటాడుతూనే ఉన్నాయి.. మునుగోడు ఉప ఎన్నికల్లో ఎలాగైనా ఓట్లను రాబట్టుకోవాలని ఆలోచనతో నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం మునుగోడు నియోజక వర్గంలో గొల్ల కురుమ సోదరులకు గొర్రెల పంపిణీ పథకాన్ని అమలు చేసింది... దాంట్లో భాగంగా గొల్ల కురుమ యాదవ సోదరుల వ్యక్తిగత బ్యాంక్ ఎకౌంట్లలో డబ్బులు జమ చేసింది... ఆ సందర్భంలోనే కొంతమంది యాదవ సోదరుల వ్యక్తిగత బ్యాంక్ ఎకౌంట్లను ఫ్రిజ్ చేశారు అధికారులు.. అప్పటినుండి ఇప్పటివరకు ఫ్రిజ్ చేసిన ఎకౌంట్ లను రిలీజ్ చేయకపోవడంతో యాదవ సోదరులు ఇబ్బందులు పడుతున్నారు... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ డబ్బులు, పత్తి కొనుగోలుకు సంబంధించిన డబ్బులు, ధాన్యం కొనుగోలుకు సంబంధించిన డబ్బులు వ్యక్తిగత బ్యాంకు ఎకౌంటు ఫ్రీజ్ ఉండటం వల్ల జమ కావట్లేదు. దీంతో యాదవ్ సోదరులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయాన్ని ఈరోజు నాంపల్లి మండలం దేవత్ పల్లి గ్రామానికి వచ్చిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి దృష్టికి తీసుకురాగా... స్పందించిన రాజ్ గోపాల్ రెడ్డి గారు వెంటనే నల్గొండ జిల్లా కలెక్టర్ గారికి ఫోన్ చేసి ఫ్రిజ్ చేసిన వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్ లను రిలీజ్ చేయాలని కోరారు... సానుకూలంగా స్పందించిన కలెక్టర్ వెంటనే హామీ ఇవ్వడంతో యాదవ సోదరులు రాజ్ గోపాల్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు...

# రంగంలోకి పవన్.. ఇక నుంచి ఆ పని చేస్తే నేనెంటో చూపిస్తా..



కాకినాడ నవంబర్ 29(ప్రజాక్షేత్రం):

కాకినాడ పోర్టులో రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సీరియస్ అయ్యారు. కాకినాడ పోర్టును పవన్ కల్యాణ్ శుక్రవారం పరిశీలించారు. కాకినాడ పోర్టులో రేషన్ బియ్యం రవాణా అవుతుండటంపై అధికారులపై సీరియస్ అయ్యారు. సముద్రంలో సుమారు 9 నాటికల్ మైళ్లదూరంలో రవాణాకు సిద్ధమైన 640 టన్నుల బియ్యం పట్టుబడిన స్టెల్లా ఎల్ పనామా షిప్ వద్దకు స్వయంగా వెళ్లి చూశారు. ఈ సందర్భంగా మీడియాతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడారు. రేషన్ బియ్యం పట్టుబడిన స్టెల్లా ఎల్ నౌక వద్దకు సముద్రంలో ప్రత్యేక బోట్‌లో వెళ్లి పరిశీలించారు. నౌకలో ఉన్న 38 వేల మెట్రిక్ టన్నుల బియ్యం ఎవరు సరఫరా చేశారని అధికారులను ప్రశ్నించారు. పోర్ట్ నుంచి ఇంత భారీగా బియ్యం రవాణా అవుతుంటే ఏం చేస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. ప్రతిసారి ప్రజాప్రతినిధులు నాయకులు వచ్చి బియ్యం అక్రమ రవాణా ఆపితే గాని చర్యలు తీసుకోలేరా అంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బియ్యం అక్రమ రవాణాలోఎంతటివారున్నా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రేషన్ బియ్యం ఇష్టానుసారం బయటకు తరలిస్తున్న అధికారులు ఏం చేస్తున్నారని నిలదీశారు.

**టీడీపీ ఎమ్మెల్యేపై సీరియస్**

అక్రమాలపై స్థానిక టీడీపీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు చర్యలు తీసుకోకపోవడంపై పవన్ అసహనం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో దీని గురించి ఎందుకు మాట్లాడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు అక్రమార్కులకు సహకరించడం పద్ధతిగా లేదని ధ్వజమెత్తారు. రేషన్ బియ్యం అక్రమాలపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాస్తానని హెచ్చరించారు. పోర్టు అధికారుల పేర్లు నమోదు చేయాలని ఆదేశించారు. పోర్ట్ ఆఫీసర్ ధర్మ శాస్త్ర, డీఎస్పీ రఘు వీర్, సివిల్ సప్లై డీఎస్ఓ ప్రసాద్‌పై సీరియస్ అయ్యారు. ప్రభుత్వం సీరియస్‌గా ఉన్న క్షేత్రస్థాయిలో పరిస్థితులు అలా లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా బియ్యం రవాణా అవుతుంటే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోర్టుకు రేషన్ రైస్ వస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. పవన్ కల్యాణ్ అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పలేకపోయారు. స్వయంగా సంబంధిత మంత్రి వచ్చి చెప్పిన అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ధ్వజమెత్తారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు ఉంటాయని పవన్ కల్యాణ్ హెచ్చరించారు.

# కొండకల్ రైల్వే గేట్ నాలుగు రోజులు బంద్



శంకర్ పల్లి నవంబర్ 29(ప్రజాక్షేత్రం):

ఈ సందర్భంగా రైల్వే అధికారులు సూచన చేస్తూ, తెలిపిన వివరాలు శంకర్పల్లి మండలంలో గల కొండకల్ రైల్వే గేటు నాలుగు రోజులు మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. తేదీ 3 డిసెంబర్ నుండి 6 డిసెంబర్ వరకు నాగులపల్లి నుండి కొండకల్ రైల్వే గేట్ వరకు రైల్వే ట్రాక్, ఎమర్జెన్సీ రిపేర్,లెవెల్ క్రాసింగ్, తదితర రైల్వే పనులు చేస్తున్నందువలన ఈ నాలుగు రోజులు రైల్వే గేట్ మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి విషయమైమోకిలా పోలీస్ స్టేషన్, శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్, మరియు పటాన్ చెరువు నుండి కొండకల్ మోకిలా మీదుగా శంకర్ పల్లి కి వెళ్లే బస్సుకు సంబంధించి, పటాన్ చెరువు కంట్రోలర్ కి, శంకర్ పల్లి కంట్రోలర్‌కి సమాచారం ఇవ్వడం జరిగింది. అందుకుగాను కొండాకల్ గేటు నుండి వెళ్లే ఉద్యోగస్తులు, విద్యార్థులు, తగిన ప్రత్యన్యమైన మార్గాలు ఎంచుకోవాలని రైల్వే అధికారులు సూచించారు.

# త్వరలో జమిలి ఎన్నికలు... కేసీఆర్ మళ్లీ సీఎం కాబోతున్నారు : ఎర్రబెల్లి

- కాంగ్రెస్ పార్టీకి ఓటేసినందుకు ప్రజలు బాధపడుతున్నారన్న ఎర్రబెల్లి
- బీఆర్ఎస్ శ్రేణులు అధైర్యపడొద్దు... త్వరలో కేసీఆర్ సీఎం అవుతారని వ్యాఖ్య



వరంగల్ నవంబర్ 29 (ప్రజాక్షేత్రం):

రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఓట్ల రూపంలో రేవంత్ రెడ్డికి బుద్ధి చెబుతారన్న మాజీ మంత్రి త్వరలో దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలు రాబోతున్నాయని... కేసీఆర్ మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రి కాబోతున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబెల్లి దయాకర్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసినందుకు ప్రజలు చాలా బాధపడుతున్నారన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు అధైర్యపడవద్దని... కేసీఆర్ మరోసారి సీఎం అవుతారన్నారు. బీఆర్ఎస్ నిర్వహిస్తున్న దీక్షా దివస్ సందర్భంగా వరంగల్‌లో ఆయన మాట్లాడుతూ... జమిలి ఎన్నికలు వస్తున్నాయని... అప్పుడు కాంగ్రెస్ పార్టీకి కనీసం డిపాజిట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. మన ప్రభుత్వమే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఓట్ల రూపంలో రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. రాష్ట్రంలో ఎన్నో హాస్టళ్లు, గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులు ఎన్నో అవస్థలు పడుతున్నారని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం పాలనను గాలికొదిలేసి తన పార్టీ నేతలతో ఢిల్లీకి వెళ్లి వస్తున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి తీరును ప్రతి ఒక్కరు గమనిస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డికి తెలంగాణ ఉద్యమ చరిత్ర తెలుసా అని ప్రశ్నించారు. వెయ్యి మంది తెలంగాణ బిడ్డలను బలి తీసుకున్న బలిదేవత సోనియా గాంధీ అని విమర్శించారు. సోనియాను నాడు బలిదేవత అన్నది రేవంత్ రెడ్డేనని... ఇప్పుడు మాత్రం దేవత అంటున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్‌గా చేసిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. త్వరలో తుపాకీ రాముడి తుప్పు వదలగొడతామన్నారు.

# నేడు లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ

- ఎంపీడీవో శ్రీనివాసులు



ఓర్వకల్ నవంబర్ 29 ( ప్రజాక్షేత్రం )

నేడు లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీవో ఎం.శ్రీనివాసులు ఓ పాత్రికేయ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ ఒకటవ తారీఖున లబ్ధిదారులకు అందాల్సిన పెన్షన్ పంపిణీ ను ఆరోజు ఆదివారం అయినందున ఒక్కరోజు ముందే పెన్షన్ అందిస్తున్నట్లు ఎంపీడీవో తెలియజేశారు. కావున లబ్ధిదారులు పెన్షన్ ని అందుకోవాలని వారు సూచించారు.

# బస్టాండ్ దగ్గర రంగు రంగులతో ముస్తాబ్ అవుతున్న కమాన్



మల్దకల్ నవంబర్ 29(ప్రజాక్షేత్రం):

జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండల్ కేంద్రంలోని బస్టాండు దగ్గర కామన్ ఆదిశీల క్షేత్రం స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి తిమ్మప్ప డిసెంబర్ 15 జరగబోయే జాతరకు దేవాలయాలు కామన్ రంగురంగులతో వైభవంగా ముస్తాబ్ అవుతున్నాయి. అలాగే ఈ నడిగడ్డలో మల్దకల్ జాతర ప్రతిష్ట చాలా గొప్పగా జరుగుతుందని తెలిసిన విషయమే. ఈ జాతరకునాలుగు మూలల నుండి ఆంధ్రప్రదేశ్ కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుండి భక్తాదులు పెద్ద ఎత్తునవస్తారని తెలుస్తోంది.

# భర్త వేధింపులు భరించలేక మహిళ ఆత్మహత్య



శేరిలింగంపల్లి నవంబర్ 29 (ప్రజాక్షేత్రం):

భర్త వేధింపులు భరించలేక భార్య ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చందా నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి ఆమె సోదరుడు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్రవంతి (35) ఆమె భర్త నర్సింగ్ రావు తో కలిసి చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో లోని శంకర్ నగర్ లో నివాసం ఉంటుంది. గత కొన్నాళ్లుగా ఆమె భర్త నర్సింగరావు వేధింపులకు పాల్పడుతున్నాడు. దీంతో మనస్తాపానికి గురైన స్రవంతి గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయం లో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఆత్మహత్యకు ముందు ఆమె సోదరుడు సుధీర్‌కి ఫోన్ చేసింది. అతను డ్రైవింగ్ లో ఉండడంతో స్రవంతి కాల్‌ను లిఫ్ట్ చేయలేదు. అనంతరం సుధీర్ తిరిగి మూడు సార్లు కాల్ చేసిన లిఫ్ట్ చేయలేదు. అయితే అప్పటికే స్రవంతి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం అందడంతో సుధీర్ ఘటనా స్థలానికి చేరుకుని తన కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. తన బావ నర్సింగ్ రావు వేధింపులు తాళలేక తన సోదరి ఆత్మహత్యకు పాల్పడినట్లు సుధీర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఘటనా స్థలానికి చేరుకున్న చందానగర్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించారు. మృతురాలు స్రవంతి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న చందానగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## బీసీ బాలుర వసతి గృహంలో విద్యార్థుల చేత వెట్టి చాకిరి



**తాండూరు నవంబర్ 29 (ప్రజాక్షేత్రం):**

బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యాలయంలో వారితోనే వెట్టి చాకిరి చేయిస్తున్నారు. పుస్తకాలు, పెన్నులు పట్టాల్సిన ఆ చేతులతోనే వంట చేయిస్తున్నారు. తాండూరు పట్టణ శివారులోని బీసీ బాలుర వసతి గృహంలో విద్యార్థుల చేత కూరగాయలు కట్ చేస్తున్నారు. పాఠశాలకు వెళ్లాల్సిన ముగ్గురు విద్యార్థులను కూరగాయలు కట్ చేసే పనిని అప్పగించారు. విద్యార్థులకు రాత్రి భోజనం చేయాలంటే తప్పని పరిస్థితిలో కూరగాయలు కట్ చేయాల్సిందే. కాని పాఠశాలకు వెళ్లాల్సిన విద్యార్థులు కూరగాయలు కట్ చేస్తుండగా పక్కనే కూర్చున్న కుక్ వారితో ముచ్చటించే పనిలో పడ్డారు. విద్యార్థులు కూరగాయలు ఎందుకు కట్ చేస్తున్నారని ప్రశ్నించగా పొంతన లేని సమాధానమిస్తూ దాటవేసే ప్రయత్నం చేస్తున్నారు. అక్కడి వంట మనిషి. అస్తవ్యస్తంగా మారినా మరుగుదొడ్ల నిర్వహణ సేఫ్టీ సిలిండర్లు సైతం మూలాన పడేసిన దృశ్యం కనిపించింది. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో అగ్నిని అదుపు చేసేందుకు సేఫ్టీ సిలిండర్లు వాడటం కోసం ప్రభుత్వం వసతిగృహాలకు సరఫరా చేసింది. ఇవేవీ పట్టించుకోని హాస్టల్ వార్డెన్ వసతి గృహంపై నిర్లక్ష్యం వహిస్తున్నట్లు కనిపించింది.

## రాష్ట్రంలో పెరుగుతున్న చలి తీవ్రత..

### - గజగజ వణుకుతున్న ప్రజలు



**హైదరాబాద్ నవంబర్ 29 (ప్రజాక్షేత్రం):**

తెలంగాణలో చలి తీవ్రత క్రమంగా పెరుగుతోంది. రాష్ట్రంలోని పలు జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల ప్రజలు చలితో వణికిపోతున్నారు. ఉదయం 8 గంటల తర్వాత కూడా చల్లటి గాలులు వీస్తున్నాయి. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, సంగారెడ్డి, మెదక్, నిజామాబాద్ తదితర జిల్లాల్లో గత పది రోజులుగా సింగిల్ డిజిట్‌కు ఉష్ణోగ్రతలు పడిపోవడంతో జిల్లా వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రత సంగారెడ్డి జిల్లాలో నమోదు అయ్యింది. చలి తీవ్రతతో కూలీలు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు ఉదయం బయటికి వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం...



**నార్కట్ పల్లి నవంబర్ 29 (ప్రజాక్షేత్రం):**

అర్హులందరికీ త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాబోయే పది రోజుల్లో బ్రాహ్మణవెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టును ప్రారంభించుకుందాం అన్నారు. అదేవిధంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. నార్కట్ పల్లి మండల పరిషత్ కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కులను శుక్రవారం అందజేసి ఈ విధంగా మాట్లాడారు. సీఎం సహాయనిది పేదలకు వరం లాంటిది అన్నారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తానని వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి గొప్ప హృదయంతో ఆరోగ్యశ్రీని 10 లక్షల కు పెంచి ప్రతి ఒక్క పేద కుటుంబానికి అండగా నిలిచారన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రాజెక్టును నీటితో నింపామని, భూగర్భ జలాలు పెరిగిన విషయాన్ని గుర్తు చేశారు. గత పాలకులు ప్రాజెక్టును పట్టించుకోలేదని మండిపడ్డారు. కుడి,ఎడమ కాలువలను పూర్తి చేసి ప్రతి చెరువులోకి నీటిని విడుదల చేస్తామన్నారు. మొదటగా నార్కట్ పల్లి చెరువులోకి నీటిని విడుదల చేయడం వల్ల ఏడవల్లి,లింగోటం, కట్టంగూరు మండలాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. అదేవిధంగా పిల్లాయిపల్లి,ధర్మారెడ్డి కాలువల ద్వారా ఇప్పటికే కొన్ని చెరువులను నింపిన విషయాన్ని గుర్తు చేశారు. రైతాంగానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా తాను ముందుంటానన్నారు. ఎవరికి ఏ ఇబ్బంది వచ్చిన తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే సమస్యను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎల్ . వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ఉమేష్, మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య గౌడ్, జిల్లా నాయకులు బండ సాగర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, మాజీ ప్రజా ప్రతినిధులు పాశం శ్రీనివాస్ రెడ్డి, వడ్డే భూపాల్ రెడ్డి, ఇల్లందుల కిట్టు, జేరిపోతుల భరత్, సిద్ధ గొని స్వామి, బింగి కొండయ్య, గడుసు శశిధర్ రెడ్డి, రేగట్టే నవీన్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## సమంతకి పితృవియోగం

**హైదరాబాద్, నవంబర్ 29(ప్రజాక్షేత్రం):**



సినీనటి సమంత కుటుంబంలో విషాదం చోటు చేసుకుంది. సమంత తండ్రి జోసఫ్ ప్రభు శుక్రవారం మృతి చెందాడు. తండ్రి మృతిపై భావోద్వేగ పోస్టును సమంత తన ఇన్ స్టాగ్రాం స్టోరీలో పోస్ట్ చేశారు. మళ్లీ జన్మలో మళ్లీ కలుద్దాం నాన్న అనే అర్థం వచ్చేలా, హార్ట్ బ్రోకెన్ సింబల్ పోస్ట్ చేసింది. కార్డియాక్ అరెస్ట్ తో జోసఫ్ ప్రభు కన్నుమూసినట్లు సమాచారం. దీనిని చూసిన పలువులు నెటిజన్లు ఆమెకు ధైర్యం చెబుతున్నారు. సామ్ తండ్రి మరణవార్త తెలియడంతో సినీ ప్రముఖులు, అభిమానులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలను విజయవంతం చేయాలి

### - రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

**రంగారెడ్డి బ్యూరో నవంబర్ 29 (ప్రజాక్షేత్రం):**

మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహిస్తున్న రైతు పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ తో కలిసి జిల్లా అధికారులతో పలు అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ%ౌ% శనివారం మహబూబ్ నగర్ జిల్లా నందు నిర్వహిస్తున్న రైతు పండుగ కార్యక్రమానికి జిల్లాలోని షాద్ నగర్, కల్వకుర్తి నుంచి రైతులు, మహిళా రైతులను తీసుకెళ్లుటకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతులకు 95 బస్సులు, మహిళా రైతులకు 45 బస్సులు ఏర్పాటు చేయాలని, ప్రతి బస్సుకు ఒక లైజన్ అధికారి, ఒక కానిస్టేబుల్‌ను నియమించాలని తెలిపారు. బస్సులు సమయానికి బయలుదేరి విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ప్రతి బస్సులో త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, రైతులకు భోజన వసతి, వారికి కావలసిన సదుపాయాలు చేపట్టాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా సంబంధిత అధికారులు సమిష్టిగా పని చేయాలని, ప్రత్యేక శ్రద్ధ వహించి బాధ్యతతో పని చేయాలని తెలిపారు. అనంతరం డిసెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు సంబంధించి జిల్లాలో చేపట్టవలసిన కార్యక్రమాల పై సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 1వ తేదీన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రెండో దశకు శంకుస్థాపన చేస్తారని, అందులో భాగంగా విద్యార్థులు వ్యాసరచన పోటీలలో పాల్గొనే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు తెలిపారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి 8వ తేదీ వరకు "%జవీ% కప్" క్రీడా కార్యక్రమాలు జరుగుతాయని అందుకు సంబంధించిన ఏర్పాట్లు చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. డిసెంబర్ 2వ తేదీన 16 నర్సింగ్ కళాశాలలు, 28 పారామెడికల్ సంస్థల ప్రారంభోత్సవం, 213 అంబులెన్స్‌లు, 33 ట్రాన్స్‌జెండర్ క్లినిక్‌ల ప్రారంభం, ట్రాన్స్‌జెండర్ వ్యక్తులను ట్రాఫిక్ వాలంటీర్లుగా చేర్చే పైలట్ ప్రాజెక్ట్‌ను చేపట్టడం జరుగుతుందని, జిల్లాలో నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవానికి కావాల్సిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత ఆర్డీఓ, వైద్య అధికారికి ఆదేశించారు. డిసెంబర్ 3వ తేదీన హైదరాబాద్ రైజింగ్ ఇనిషియేటివ్ ఆవిష్కరణ, జూ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం, నగరంలో రూ.150 కోట్ల విలువైన సుందరీకరణ ప్రాజెక్టులు, కెబిఆర్ పార్క్ సమీపంలోని ఆరు ఫ్లైఓవర్లు/జంక్షన్ల అభివృద్ధి పనులు ప్రారంభం ఉంటుందని తెలిపారు. డిసెంబరు 4వ తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ భవనానికి శంకుస్థాపన, వర్చువల్ సఫారీ, ట్రీ ఇంట్రడక్షన్ సెంటర్ ప్రారంభం కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. డిసెంబర్ 5వ ఇందిరా మహిళా శక్తి బజార్ ప్రారంభంబీ మహిళా స్వయం సహాయక సంఘాలతో చర్చలు, మేడ్చల్, మల్లేపల్లి, నల్గొండలో ప్రారంభించనున్న మూడు అధునాతన సాంకేతిక కేంద్రాలు (ఏటీసీ) ఘట్‌కేసర్‌లోని బాలికల ఐటీఐ కళాశాల. డిసెంబర్ 6వ తేదీన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కార్యకలాపాలు ప్రారంభంబీ 244 విద్యుత్ సబ్ స్టేషన్లకు శంకుస్థాపన





ఉంటుందని, జిల్లాలో విద్యుత్ సబ్ స్టేషన్ల శంకుస్థాపనకు ఏర్పాటు చేయాలని అన్నారు. డిసెంబర్ 7వ తేదీన స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ప్రారంభంబీ లొకేషన్‌లలో ప్రదర్శించడానికి పోలీసు బ్యాండ్‌లుబీ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ట్ ఎగ్జిబిషన్‌లు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. డిసెంబర్ 8వ తేదీన 130 మీ సేవా కేంద్రాలతోపాటు ఏడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాజెక్ట్‌లు ప్రారంభించబడతాయి. సిటీకి శంకుస్థాపన కార్యక్రమం, స్పోర్ట్స్ యూనివర్సిటీకి శంకుస్థాపన. డిసెంబరు 9వ తేదీన లక్షలాది మంది మహిళా శక్తి సభ్యుల సమక్షంలో సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ. హుస్సేన్‌సాగర్‌లో ముగింపు వేడుకల్లో డ్రోన్ షో, బాణసంచా కాల్చడం, ఆర్ట్ గ్యాలరీ, తెలంగాణ సంస్కృతి, ప్రగతిని చాటిచెప్పే స్టాళ్లు ఉంటాయని అన్నారు. పైన చేపట్టే కార్యక్రమాలలో జిల్లాకు సంబంధించిన కార్యక్రమాలలో ఎలాంటి పొరపాట్లు జరగ కుండా, గ్రామస్థాయిలో, మండల స్థాయి పరిధిలో, మున్సిపాలిటీల పరిధిలో నిర్వహించే కార్యక్రమాలకు ఎంపిడీఓలు, కమిషనర్లు బాధ్యతగా పనిచేయాలన్నారు. సంబంధిత అధికారులు సమన్వయంతో సమిష్టిగా పని చేసి విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సర్వే డేటా నమోదు కార్యక్రమం పలు మండలాల్లో విజయవంతంగా చేయడం జరుగుతుందని, వెనుకబడిన మండలాలలో డేటా నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలన్నారు. డేటా నమోదు కార్యక్రమం ఆదివారం వరకు వంద శాతం పూర్తి చేయాలని అన్నారు. క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత సర్వే డేటా నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డిఆర్ఓ సంగీత, జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్స్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం..

### - అమెరికాలో ప్రభాకర్‌రావు పిటిషన్

**హైదరాబాద్ నవంబర్ 29 (ప్రజాక్షేత్రం):**

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. రాజకీయ శరణార్థిగా గుర్తించాలని అమెరికా ప్రభుత్వానికి ప్రభాకర్‌రావు పిటిషన్ దాఖలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో తనను తెలంగాణ ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందంటూ పిటిషన్‌లో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంలో కీలక స్థానంలో తాను పనిచేశానని ప్రభాకర్ రావు పేర్కొన్నారు. రాజకీయంగా తనను ప్రభుత్వం వేధిస్తుందని పిటిషన్‌లో ప్రభాకర్ రావు తెలిపారు. తీవ్ర అనారోగ్య సమస్యలతో తాను కొట్టుమిట్టాడుతున్నానని ప్రభాకర్ రావు పేర్కొన్నారు. ప్రస్తుతానికి ఫ్లోరిడాలో తన కుమారుని వద్ద ఉంటున్నానని చెప్పారు. మరోవైపు అమెరికాలో తలదాచుకుంటున్న ప్రభాకర్ రావుని ఇండియాకు రప్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇంటర్ పోల్ ద్వారా రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయించేందుకు పోలీసుల ప్రయత్నాలు చేస్తున్నారు. చికాగోకు ఛానల్ ఎండీ శ్రవణ్ రావు చేరుకున్నారు. ప్రస్తుతానికి చికాగోలో శ్రవణ్ రావు అడ్రస్‌ను పోలీసులు కనుగొన్నారు.

#### అమెరికాలో చికిత్స ..

కాగా.. సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ(ఓఎస్డీ) రాధాకిషన్‌రావును విచారించేందుకు ప్రభుత్వం అనుమతించింది. ఈ విషయంలో దర్యాప్తు అధికారుల అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న హోంశాఖ ముఖ్య కార్యదర్శి.. న్యాయశాఖతో సంప్రదింపులు జరిపాక ఈ మేరకు అనుమతినిచ్చినట్లు తెలిసింది. వీరిద్దరూ విశ్రాంత అధికారులు కాగా.. మిగతా ముగ్గు రు ప్రణీత్‌రావు, భుజంగరావు, తిరుపతన్న సర్వీసులో ఉన్నారు. ఈ నేపథ్యంలో.. విశ్రాంత అధికారుల ప్రాసిక్యూషన్‌కు మాత్రమే అనుమతి లభించినట్లు తెలుస్తోంది. కాగా.. క్యాన్సర్‌తో బాధపడుతున్న ప్రభాకర్‌రావు అమెరికాలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే.. తాను ఇప్పట్లో భారత్‌కు రాలేనని, అవసరమైతే వీడియో, టెలి కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరయ్యేందుకు సిద్ధమని పేర్కొంటూ దర్యాప్తు అధికారులకు ఈ-మెయిల్ పంపారు.

#### సీఐడీ రెడ్ కార్నర్ నోటీసులు..

ప్రభాకర్‌రావు, శ్రవణ్ కుమార్‌కు సీఐడీ రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదైన తర్వాత అమెరికాకు ప్రభాకర్ రావు వెళ్లిపోయిన విషయం తెలిసిందే. అమెరికాలో ఉన్న ఆయనను ఇండి యాకు రప్పించేందుకు సీఐడీ ముమ్మరంగా ప్రయత్నిస్తుంది. ముందుగా ప్రభాకర్ రావుకు రెడ్ కార్నర్ నోటీస్ జారీ చేసింది. రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసిన విషయాన్ని సీబీఐకి సీఐడీ అధికారులు తెలిపారు. సీబీఐ నుంచి ఇంటర్ పోల్‌కి సీఐడీ అధికారులు సమాచారం అందజేశారు. అమెరికాలో ఉన్న ప్రభాకర్ రావుని ఇండియాకు రప్పించేందుకు సీఐడీ ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఇప్పటికే ప్రభాకర్ రావు పైన నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేశారు. ప్రభాకర్ రావుని హాజరుపరచాలని ఇప్పటికే నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.ఆరోగ్యం బాగోలేనందున విచారణకు హాజరు కాలేనని సిట్‌కు ప్రభాకర్ రావు తెలిపారు. ఇంటర్ పోల్ ద్వారా ప్రభాకర్ రావుని హైదరాబాద్‌కు రప్పించేందుకు సిట్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అమెరికాతో సిట్‌కుఉన్న ఒప్పందాల ప్రకారం ప్రభాకర్ రావుని ఇండియాకు రప్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభాకర్ రావు ఒకవేళ విచారణకు హాజరైతే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

#### ప్రభాకర్‌రావుకు గ్రీన్‌కార్..

ఈ కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్న ఎస్ఐబీ (స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్) మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుకు



అమెరికాలో గ్రీన్‌కార్డు మంజూరయింది. అమెరికాలో స్థిరపడిన కుటుంబసభ్యుల ద్వారా గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలియవచ్చింది. కొన్ని రోజుల క్రితమే గ్రీన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరయింది. ప్రభాకర్‌రావుకు గ్రీన్ కార్డు మంజూరు విషయం తెలిసి.. ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు అధికారులు ఆరా తీస్తున్నారు. గ్రీన్‌కార్డు లభించడం.. కేసు దర్యాప్తునకు ప్రభావం చూపే అవకాశముంది. కేసు దర్యాప్తులో ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశంపై పోలీసులు మల్లగుల్లాలు పడుతున్నారు. ఇప్పటికే ప్రభాకర్ రావుపై పోలీసులు ఎల్‌ఓసీ జారీ చేశారు. మరోవైపు ఇంటర్ పోల్ ద్వారా రెడ్ కలర్ నోటీస్ జారీ చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు.ప్రభాకర్‌రావుకు గ్రీన్ కార్డుతో ఎంత కాలమైనా అమెరికాలో ఉండే వెసులుబాటు ఉంటుంది. దీంతో ఆయన హైదరాబాద్‌కు వచ్చే అవకాశాలు లేవనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఇప్పటికే ఆయన పాస్‌పోర్టు రద్దు కావడంతో.. అమెరికాలోని భారత ఎంబసీ ద్వారా అక్కడి అధికారులకు చేరవేస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయనే చర్చ జరుగుతోంది.

#### పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు ..

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం బయటపడిన తర్వాత ప్రభాకరరావు అమెరికా వెళ్లిపోయారు. ఈ ఏడాది మార్చి 10న ఎస్ఐబీ అదనపు ఎస్పీ రమేష్ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేయగా.. మార్చి 11న అమెరికా వెళ్లిన ప్రభాకర్‌రావు అక్కడే ఉన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తును ముమ్మరం చేసిన పోలీసులు.. నలుగురు పోలీసు అధికారులను అరెస్ట్ చేయడంతో సంచలనం రేపింది. ఆ తర్వాత ప్రభాకర్‌రావును ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా చేర్చిన తర్వాత కోర్టులో ఛార్జ్‌షీట్ నమోదు చేశారు. అప్పటి నుంచి ప్రభాకర్‌ను అమెరికా నుంచి రప్పించేందుకు పోలీసులు ప్రయత్నాలు చేశారు.

#### ప్రభాకర్‌రావుకు లుక్‌అవుట్ నోటీసు

అయితే తాను వైద్యచికిత్స నిమిత్తం అమెరికా వెళ్లానని ప్రభాకరరావు చెప్పారు. తాను ఇల్లినాయిస్ అరోరాలో ఉన్నట్లు పోలీసులకు సమాచారం ఇచ్చారు. తన వీసా గడువు దాటినా ప్రభాకర్ రావు హైదరాబాద్ రాలేదు. గడువును మరో ఆరునెలలకు పొడిగించుకున్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో ప్రభాకర్‌రావుపై లుక్‌అవుట్ నోటీసు జారీ చేశారు. ఈ కేసులో పోలీసులు ఇంటర్‌పోల్ ద్వారా రెడ్‌కార్నర్ నోటీసు జారీ చేయించే ప్రయత్నం చేశారు. ప్రభాకర్‌రావు పాస్‌పోర్టును సైతం రద్దు చేశారు. ఆ విషయాన్ని విదేశాంగ శాఖ ద్వారా అమెరికా పోలీసులకు చేరవేసే ప్రయత్నం చేశారు. అయితే ఇప్పుడు ఆయనకు గ్రీన్‌కార్డు వచ్చింది. దీంతో ఇప్పుడు ఏం చేయాలన్నదానిపై పోలీసులు ఆలోచన చేస్తున్నారు.

# జైలుకెళ్లిన వారు సీఎం అవుతారన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందించిన కవిత!

- జైలుకెళ్లిన వారు సీఎం అవుతారంటే కవితకు అవకాశం ఉందన్న రేవంత్ రెడ్డి
- ముఖ్యమంత్రి పదవి కాంట్రవర్సీ వ్యాఖ్యల కోసం లేదన్న కవిత
- జైలు జీవితం చిన్న గ్యాప్.. వెనక్కి తగ్గేది లేదన్న కవిత

**హైదరాబాద్ నవంబర్ 29 (ప్రజాక్షేత్రం):**

జైలుకెళ్లిన వారు సీఎం అవుతారంటే బీఆర్ఎస్ నుంచి కవితకు ఆ అవకాశం ఉందని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం తెలిసిందే. "జైలుకెళ్లి వచ్చిన వారు సీఎం అవుతారనే ఆలోచనతో కేటీఆర్ పదేపదే జైలుకు వెళతానని చెబుతున్నారు... కానీ ఆ అవకాశం కవితకు ఉంది" అని సీఎం ఇటీవల వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలపై మీడియా ప్రతినిధి ప్రశ్నించారు. దీనికి కవిత స్పందిస్తూ... కాంట్రవర్సీ కోసం మాట్లాడటం... ప్రజలను ఎంటర్‌టైన్ చేయడం ముఖ్యమంత్రి పని కాదని గుర్తించాలన్నారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది అవుతోందని, కానీ రేవంత్ రెడ్డి ప్రతి ప్రసంగంలో కేసీఆర్‌ను టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఉపయోగపడే వాటి గురించి మాత్రం ఆయన మాట్లాడటం లేదన్నారు. కాంట్రవర్సి ప్రకటనల కంటే పరిపాలన మీద దృష్టి సారించాలని హితవు పలికారు.బీఆర్ఎస్ పోరాటం వల్ల లగచర్ల పరిశ్రమను, ఇథనాల్ పరిశ్రమను రద్దు చేసుకున్నారని, అదానీ ఇచ్చిన రూ.100 కోట్లను వెనక్కి ఇచ్చారని... ఇలా తాము ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటామన్నారు. ప్రభుత్వానికి ఏడాది అవకాశం ఇవ్వాలని కేసీఆర్ చెప్పడంతో తాము ఆగిపోయామని, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎండగడతూనే ఉంటామన్నారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలన్నీ వెనక్కి తీసుకునేలా చేస్తామన్నారు.

#### జైలు జీవితం చిన్న గ్యాప్

రాజకీయాల్లో తన జైలు జీవితం చిన్న గ్యాప్ మాత్రమేనని... అక్రమ కేసులు పెట్టినంత మాత్రాన వెనక్కి తగ్గేది లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొన్న ఆమెను టీవీ9 ఛానల్ పలకరించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజాజీవితంలో ఉన్నప్పుడు ప్రతి అంశంపై నేతలు స్పందించాల్సిన అవసరం ఉంటుందన్నారు. ప్రజల అవసరాలను బట్టి వివిధ అంశాలపై స్పందిస్తామన్నారు.తనపై అక్ర మంగా కుట్రపూరితంగా పెట్టిన కేసు అని, అది తన రాజకీయ జీవితంలో చీకటి రోజు అన్నారు. అది "జస్ట్‌పాజ్ మాత్రమే" అన్నారు. ఇలాంటి కుట్రలను అధిగమిస్తామన్నారు. రాజకీయకుటుంబం నుంచి, ఉద్యమ నేపథ్యం నుంచి వచ్చామని కాబట్టి ప్రజా సమస్యలపై మాట్లాడు తూనే ఉంటామన్నారు. బీసీ కులగణన గురించి మాట్లాడుతున్న తనను టార్గెట్ చేస్తున్నారంటే తనను చూసి అవతలి వారు భయపడుతున్నట్లే అన్నారు. మనకు రాజకీయాల కంటే ప్రజలు ముఖ్యమన్నారు. తాను మాట్లాడితే పదిమందికి ఉపయోగపడుతుందంటే అందుకు సిద్ధమే అన్నారు. తెలంగాణలో ఇప్పుడు పదిరోజులకో పసిబిడ్డ ప్రాణం కోల్పో తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అంశాలపై స్పందిస్తామ న్నారు.

